06ATP27_06ATP27.qxd 19-03-2024 PM 11:20 Page 1



# ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి

## - పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

పెనుకొండ, మార్చి 19 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న సవిత

ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధజకారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి, టిడిపి, జనసేన తొలి ఎన్డీఏ సభ విజయవంతమైందన్నారు. ఏపి ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడిలో అధికార వైసీపీ నేతలు పోటి పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారని ఆమె వివరించారు. ఏపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ను ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపి ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరు పాళ్లు నిజమన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా..? అని ప్రశ్నించారు. స్వయంగా ప్రధాని హాజరైనసభవైపు జనంతోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా..,? పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది..? అధికారులను ఏర్పాటు చేసి, జనాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా..? మరి ఎందుకు నిర్లక్ష్యంవహించారో అర్థమవుతోందన్నారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీసులు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంతోపాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు సభను విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యునిటీ భవనాన్ని ప్రారంభించిన ఆర్డిటి రీజనల్ డైరెక్టర్

అగళి, మార్చి 19 ప్రభాతవార్త



భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రామనపల్లి గ్రామంలో దాదాపు 15 లక్షల అంచనా వ్యయంతో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ నిర్మించిన కమ్యునిటీ భవనాన్నిఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ పేదల అభ్యున్నతే ధ్యేయంగా దశాబ్దాలుగా పని చేస్తుందని అన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణాలతోపాటు విద్య, వైద్య సేవలను అందించడంతోపాటు పేదల బంజరు భూముల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, భూమిని చదును చేయించడంతోపాటు పేదలకు మంచి నీటిని అందించడం ఇంకా కమ్యునిటీ భవనాలను నిర్మించి ఇచ్చి పేదలకు సేవలు అందిస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ రాజశేఖర్, ఏటిఎల్ ఓబులేసు, సీటలు వెంకటేష్, హనుమంతరాయ, రవికుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఆర్టిసి డిపో మేనేజర్‌ను సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం రూరల్, మార్చి 19 ప్రభాతవార్త



డిపో మేనేజర్ సత్యనారాయణ

ప్రయాణికుల సమస్యల పరిష్కారం కొరకు, అదే విధంగా ఆర్టిసి ఆదాయము అభివృద్ది కొరకు తగిన సలహాలు సూచనలు నివృత్తి చేసుకోవడానికి ఈ నెల 21వ తేది గురువారం 11:30 గంటల నుంచి మ ధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ ఆర్టిసి డిపో మేనేజర్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమతమ సలహాలు సూచనలతో పాటు ఫిర్యాదులు కూడా సెల్ నెంబర్ 9959225859కు చేయవచ్చునని తెలిపారు. పై సెల్ నెంబర్‌కు తమ ససలహాలు, సూచనలు, సందేహాలను కూడా నివృత్తి చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు.

# టిడిపి నేత మృతికి పలువురు సంతాపం

రొద్దం, మార్చి 19 ప్రభాతవార్త



ఈడిగ భీమయ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల కేంద్రంలో ఈడిగ భీమయ్య అనారోగ్యంతో చనిపోగా అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించిన సత్య సాయి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ ఎ మ్మెల్యే బికె.పార్థసారధి సుబ్బరత్నమ్మ, చిన్నపయ్య, రొద్దం నరసింహులు, నరహరి, అశ్వార్థనారాయణ, హరీష్, పుల్లప్పచౌదరి, రామాంజి పెద్ద చిక్కాలరెడ్డి, ఇమామ్, ఈరప్ప, హనుమన్న, నారాయణ, మ ద్దిలేటి, సురేష్ పవన్‌కుమార్ నాగరాజు, హనుమంతు, నరసింహా, వెంకటప్ప, నజీర్, రెడ్డిపల్లి నాగరాజు, జయరాములు, రాజప్ప, మౌలాలి, ఓబులేసు, చిన్న వెంకటరాముడు, శీనప్ప, కన్నప్ప, కొత్తపల్లి నాగరాజు, కిష్టప్ప, రామాంజి, ఉగ్రప్ప, రాధ కృష్ణ, నాగప్ప, ఈశ్వరప్ప, సురేష్, సంజయ్ గౌడ్, మనోహర్, గొందిపల్లి నాగరాజు, అంజి, లక్ష్మినారాయణ, ఆనంద్, గోపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రొద్దం నుంచి హిందూపురంకి బైకు ర్యాలీ

రొద్దం, మార్చి 19 ప్రభాతవార్త



బైకు ర్యాలీలో పాల్గొన్న రొద్దం బిజెపి మండల కన్వీనర్ నీరుగంటి వేణుగోపాల్

వరిపూర్ణానంద స్వామి తలపెట్టిన భారీ బైకు ర్యాలీ కార్యక్రమంలో రొద్దం బిజెపి అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రొద్దం పెద్ద ఆంజినేయస్వామి ఆలయంలో పూజ కఆర్యక్రమాలు చేపట్టి అక్కడి నుంచి హిందూపురం సూగూరు ఆంజినేయస్వామి దేవాలయం వద్ద పరిపూర్ణానంద స్వామి సమక్షంలో హిందూపురం పార్లమెంట్ సమగ్ర అభివృద్ధికై పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుంచి హిందూపురంలో అంబేద్కర్ సర్కిల్‌లో హిందువులు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో వచ్చి సభ నిర్వహించడం జరిగింది.

# 44వ జాతీయ రహదారిపై నిన్న రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

## - ఆర్టిసి బస్సును ఢీ కొన్న ప్రైవేట్ అంబులెన్స్
## - ఇద్దరు మృతి, మరో ముగ్గురికి గాయాలు

చెన్నేకొత్తపల్లి, మార్చి 19 ప్రభాతవార్త



ప్రమాదంలోని దృశ్యం

44వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ఆర్టిసి బస్సు ప్రైవేట్ అంబులెన్స్ ఢీ కొని ఇద్దరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఘటన ఎస్ఎస్ గేట్ సమీపానజరిగింది. వివరాలుమేరకు.. తాడిపత్రి కిచెందిన షేక్షావలి అనారోగ్యంతో బెంగుళూరులో మృతిచెందగా, బెంగుళూరు నుంచి చనిపోయిన షేక్షావలి మృత దేహాన్ని అంబులెన్స్‌లో తాడిపత్రికి తరలిస్తుండగా, ఎస్ఎస్‌గేట్ సమీపాన రాగానే అంబులెన్స్ ఆర్టిసి బస్సుకు వెనుక భాగాన ఢీకొనగా, అందులో ప్రయాణిస్తున్న మృతుని భార్య షేక్ షకీలా, అల్లుడు షేక్ గౌస్ అ క్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం అనంతపురంకు తరలించారు. పోలీసులు కేసున నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గేట్స్‌లో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

గుత్తి, మార్చి 19 ప్రభాతవార్త



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థలను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని గేట్స్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ జాబ్ మేళాలో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగుళూరుకు చెందిన ఎఎల్‌సి కంపెనీఆధ్వర్యంలో విద్యార్థులకు మౌఖిక,వ్రాతపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 3.5 లక్షలు వుంటుందని కంపెనీ ప్రతినిధులు షాహిద్, సుఫియాన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్‌లు అభినందించారు.

# అలరించిన అమ్మ తొలిదైవం సాంస్కృతిక కార్యక్రమాలు

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమ దృశ్యం

చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా స్థానిక గవిమఠంలో మంగళ వారం రాత్రి 'అమ్మ తొలిదైవం' సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు పాటిల్ రాజశేఖర్ (పోలీస్ కమ్యూనికేషన్స్ ఏఎస్ఐ) నేతృత్వంలో జరిగిన చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతి కార్యక్రమాలు, గానలహరి ఆహుతులను అలరించాయి. రదజోత్సవం అనంతరం భక్తి ప్రవచనములు కార్యక్రమం కొనసాగగా అనంతరం రాత్రి 7 గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమై అర్ధరాత్రివరకు ఏకధాటిగా కొనసా గాయి. వందలాది మంది కార్యక్రమాలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు చిన్నారులు పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారిజగద్గురు కరిబసవరాజేంద్ర స్వామి, కళ్యాణిస్వామి తదితరుల ఆశీర్వచనాలు పొందారు. అంతకుముందు చంద్రమౌళీశ్వరస్వామి, గవిసిద్దేశ్వరస్వామిను దర్శించుకున్నారు.

# గవిమఠంలో అన్నదాన కార్యక్రమానికి 16 ప్యాకెట్ల బియ్యం వితరణ

## -బ్రహోత్సవాల సందర్భంగా అందించిన చేళ్లగుర్కి ఎర్రితాతస్వామి మఠం

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త

చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గవిమఠంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణకు కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా చేళ్ళగుర్కిలోగల ఎర్రితాతస్వామి మఠం దాసోహ కమిటీ, ట్రస్టు కమిటీ అధ్యక్షులు బాలన్నగౌడ్, పంపనగౌడ్ స్వతహాగా 16 ప్యాకెట్లు (25కేజీలు) బియ్యం అందించారు. సోమవారం గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి సమక్షంలో మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మకు బియ్యం ప్యాకెట్లను వారు అప్పగించారు.

# 23న ఉరవకొండలో గుండె, న్యూరో, కిడ్నీ, క్యాన్సర్ వైద్య శిబిరం

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీన శనివారం ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వారి సహకారంతో రాయలసీమ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీ స్టోన్, క్యాన్సర్ వైద్య శిబిరం జరుగుతుందని సంస్థ ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు, లక్షణాలైన మెట్లు ఎక్కేటప్పుడు, నడిచేటప్పుడు, ఆటలాడినపుడు ఆయాసం కావడం, ఎక్కువగా చమట పట్టడం, శ్వాస తీసుకోవడంలో సమస్య ఉన్నవారు, పుట్టినప్పటి నుండి గుండె సమస్య, గుండె పెరుగుదలలేని పిల్లలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. మూత్రపిండ సంబంధిత సమస్యలైన మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది, కిడ్నిలో స్ఫటికలు (రాళ్ళు), మూత్ర విసర్జన సమయంలో మంట, రక్తస్రావం, హెర్నియ ఇతర సమస్యలు, నరాల సంబంధిత లక్షణాలు వెన్ను, మెడనొప్పి, మెదడులో గడ్డ (బ్రెయిన్ ట్యూమర్) కలిగిన వారు వైద్య శిబిరానికి వచ్చి చికిత్స పొందవచ్చన్నారు. శిబిరానికి వచ్చేటప్పుడు ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, ఆపరేషన్లకు ఎంపికైన రోగులను సప్తగిరి హాస్పిటల్‌కు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇతర వివరాలకు వీరేష్ సెల్ నంబర్ 99490 58804, స్నేహలతారెడ్డి సెల్ నంబర్ 96189 10976, సప్తగిరి హాస్పిటల్ ఆలూరు శేఖర్ సెల్ నంబర్ 99805 27425, జయవర్ధన్ గౌడ్ సెల్ నంబర్ 90527 89871కు సంప్రదించాలని కోరారు.

# ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో నీటి చలివేంద్రం

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త



నీటి చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని అనంతపురం-బళ్లారి బైపాస్ రోడ్డు పక్కన వెంకటేశ్వర బ్యాంబు డిపోవద్ద ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో నీటి చలివేంద్రం ఏర్పాటైంది. వేసవి ఎండలు రోజు రోజుకూ పెరిగిపోయి వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు, కూలీలు, విద్యార్థులు, వాహదారులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు సాకే వసంత్, ప్రధాన కార్యదర్శి సాకే పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు వీరేంద్ర, నాయకులు హనుమంతు, ఎన్.సుబ్బరాయుడు, గోవిందు, సుంకన్న, దుర్గన్న, రవి, పులివేందుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు 93 మంది విద్యార్థుల గైర్హాజరు

## -1,265 మందికిగాను 1,172 మంది హాజరు

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ (హిందీ) పరీక్షకు 93 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలో పరీక్షల నిర్వహణకై ఐదు సెంటర్లు ఏర్పాటు చేయగా సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు 1,265 మంది హాజరవ్వాల్సి ఉండగా 1,172 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65075) పరీక్షకు 255 విద్యార్థులకుగాను 32 మంది గైర్హాజరుకాగా 223 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65076) పరీక్షకు 247 మందికిగాను 19 మంది గైర్హాజరుకాగా 228 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో (కోడ్: 65077) పరీక్షకు 253 మందికుగాను 27 మంది గైర్హాజరుకాగా 226 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రంలో (కోడ్: 65078) పరీక్షకు 260 మందికిగాను ఆరుగురు గైర్హాజరుకాగా 241 మంది హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కేంద్రంలో (కోడ్: 65079) 250 పరీక్షకు మందికిగాను 9 మంది విద్యార్థులు గైర్హాజరుకాగా 241 మంది హాజరయ్యారు.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ఎస్ఎల్ఎన్ కాలనీ ప్రజల నిరసన..!

## -దాదాపు 20 రోజులుగా కుళాయిలకు నీళ్ళు సరఫరా కాలేదని ఆవేదన

ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త



తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న లక్ష్మినరసింహ కాలనీ ప్రజలు

పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీకు చెందిన ప్రజలు మంగళవారం తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తమ కాలనీలో పక్షం రోజులు గడిచిపోయినా కుళాయిలకు నీళ్ళు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మండు వేసవిలో గుక్కెడు నీటికోసం తాము అష్టకష్టాలు పడుతుంటే మా గోడు పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. పక్షం రోజులు గడిచిపోయినా నీళ్ళు సరఫరా చేయకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులకు ఎన్నికలు మినహా సామాన్యులు తీగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు ఎవరికీ పట్టడంలేదని వాపోయారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా చోళమాంబ దేవి శాంతి పూజా కార్యక్రమం

అమరాపురం,మార్చి 19,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వెలసిన పురాతన కాలం నాటి శ్రీ చోళమాం బ దేవికి మంగళవా రం అమరాపురం పులికుంట, వీరాపు రం, మద్దనకుంట, బంగారు పాళ్యం గ్రామాలకు చెందిన ప్రజలు శాంతి పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు అమ్మవారికి హారతి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చోళమాంబ దేవాలయం నుండి అమ్మవారి కళశాన్ని దిన్నేగుడి వద్దకు తీసుకెళ్లి విశేష పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమం నందు దేవాలయ కమిటి అధ్యక్షులు శివకుమార్ గౌడ్,ఏజమానులు మాదేరు యంజారప్ప, మాదేరు శివన్న,సుహాస్, శిద్దలింగప్ప, వీరకేతప్ప,రామలింగప్ప, నాగేంద్రప్ప,శిద్దేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవాలు జరిగి 102 సంవత్సరాలు తర్వాత జరపడం పెద్ద జాతర ఉత్సవాలు జరపడంతో మంగళవారం శాంతి పూజలు నిర్వహించి,దేవిని జల విసర్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# 23న బహింగ వేలం పాట

అమరాపురం,మార్చి 19,ప్రభాతవార్త:

అమరాపురం మేజర్ పంచాయతీ యందు ఈ నెల 23వ తేదిన 2024-25 సంవత్సరముకుగాను గ్రామ పంచాయతీ ప్రతి పలం ఇచ్చు కార్యక్రమాలపై బహిరంగ వేలం పాటను నిర్వహించినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఇందులో వారపు సంత,బస్టాండ్ దినసరి సంత,జంతువదశాల వేలంపాట నిర్వహించునట్లు పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు వారపు సంతకు 10 వేలు,బస్టాండ్‌కు 10 వేలు,దినసరి సంతకు 10వేలు,జంతు వద శాలకు 5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నెల 23వ తేది శనివారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని పూర్తి వివరాలకు కార్యాలయ పనివేలలో సంప్రదించాలని కోరారు.

# మల్లు స్వరాజ్యంకు నివాళిఅర్పించిన.. సిపియం

పుట్టపర్తి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త



నివాళి అర్పిస్తున్న సిపియం నాయకులు

తెలంగాణ సాయుధపోరాట యోధురాలు మల్లు సంరాజ్యం రెండవ వర్ధంతిని శ్రీసత్యసాయి జిల్లా సిపియం పార్టి కార్యలయంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపియం నాయకులు రామ్‌భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాటంలో కామ్రేట్ మల్లు స్వరాజ్యం రాజీ లేని పోరాటం చేశారని రజాకారులకు వ్యతిరేకంగా పనిచేశారని ఎమ్మెల్యేగా సిపియం పార్టి కేంద్ర కమిటి సభ్యురాలిగా కృషినందించారని తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం ఒక వీరనారి అని చనిపోయేంత వరకు సిపియంతోనే ఉండి చివరి శ్వాసవరకు దాన్ని నమ్మిన మార్క్స్ సిద్ధాంతాన్ని నమ్మిన గొప్పనాయకురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్,కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బిరెడ్డి,ఇయస్ వెంకటేష్,పెద్దన్న, నాయకులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, పెనుకొండ రమేష్,పెదబల్లి బాబా,రామకృష్ణప్ప,ఆఫీస్‌కార్యదర్శి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన తహాశీల్దార్

అమరాపురం,మార్చి 19,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జరుగుతున్న పదవతరగతి పరీక్ష కేంద్రాన్ని స్థానిక తహాశీల్దార్ వెంకటసుబ్బయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను సంబంధిత పరిక్ష కేంద్రాలలో నియామకం చేయబడ్డ చీఫ్ సూపరిండెంట్ డిపార్ట్మెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. సజావుగా పరీక్షలు జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకుల పాఠశాల,ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల కేంద్రాల అధికారులు నరేంద్ర,నాగరాజులతో పాటు ఆర్ఐ గిరియప్ప తదితరులు పాల్గొన్నారు.

# హిందీ పరీక్షకు 611 మంది విద్యార్ధులు గైహాజరు.

కొత్తచెరువు మార్చి 19 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా రెండవరోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. జిల్లాలో రెండు డివిజన్‌లలోని 115 కేంద్రాలలో మొత్తం 22420 మందికి గాను21809 మంది విద్యార్థులు హజరయ్యారు. మొత్తం 611 మంది విద్యార్థులు గైహజరయ్యారు. పెనుకొండ డివిజన్‌లోని 63 కేంద్రాలలో 11945 మందికి గాను 11569 మంది విద్యార్థులు మాత్రమే హజరయ్యారు, 376 మంది విద్యార్థులు గైహజరయ్యారు. ధర్మవరం డివిజన్‌లోని 52 కేంద్రాలలో 10475 మంది విద్యార్తులు పరీక్షలు రాయాల్సి ఉండగా 10240మంది విద్యార్థులు మాత్రమే హజరయ్యారు. వారిలో 235 మంది విద్యార్థులు గైహజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ నాగరాజు పెనుకొండ మరియు సోమందేపల్లిలోని మూడు కేంద్రాలను పరిశీలించారు. రెండవరోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని డిఈఓ తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శిచించిన పల్లె

పుట్టపర్తి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త



పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గ పరిదిలోని పలు కుటుంబాలను మంగళ వారం మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వరామర్శించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి పరిధిలోని పెద్దబజార్‌లోని చాకల వెంకటేష్ వడదెబ్బ కారణంగా మృతిచందదంతో వారి ఇంటికి వెళిపార్థివ దేహాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాల అండగా ఉంటానని ధైర్యం చెప్ప ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం బ్రాహ్మనపల్లికి చెందిన కిషోర్‌నాయక్,ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన లక్ష్మన్న కుటుంబాలను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట తెలుగుదేశం పట్టణ,మండల కన్వీనర్ రామాంజనేయులు,విజయ్‌కుమార్ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్,నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మనోహర్‌మాల తదితరులు ఉన్నారు.

# సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు

ధర్మవరం రూరల్, మార్చి 19 ప్రభాతవార్త



పట్టణంలో కవాతు నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాలు

సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పట్టణంలో సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. అదే విధంగా కేంద్ర సాయుధ దళాలకు కూడా పాటించవలసిన ఎన్నికల నియమావళిలు, విధి విధానాలను కూడా వివరించడచడం జరిగిందని తెలిపారు. సమస్యలు ఏర్పడిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. మొత్తం మీద ఏందిరా ఎన్నికల ఆదేశాల మేరకు ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు కేంద్ర సాయుధ బలగాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తూ, ఎన్నికలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# భావితరాల భవిష్యత్తు చంద్రన్నతోనే సాధ్యం- పల్లె సింధూరరెడ్డి

బుక్కపట్నం మార్చి 19 ప్రభాతవార్త




ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి.

భావితరాలకు బంగారు బాటలు వేయాలంటే చంద్రబాబును ముఖ్య మంత్రిని చేసుకోవాలని పుట్టపర్తి టిడిపి నియోజక వర్గ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బుక్కపట్నం మండల పరిధిలోని నార్సింపల్లి,నార్సింపల్లి తాండా,చిన్న తాండాలలో భర్త పల్లె వెంకటకృష్ణకొషోర్ రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పల్లె సింధూరరెడ్డి దంపతులకు గ్రామప్రజలు హారతులతో స్వాగతం పలికి,పూలవర్షం కురిపించి టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపిఅధికారంలోకివస్తేనే అభివృద్ధి సాధ్యమని, మనపిల్లల భవిష్యత్తుకోసం సైకిల్‌గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును గెలిపంచి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నార్సింపల్లి పంచాయిలతీ పరిధిలోని అన్నిగ్రామాల ప్రజలచిరకాల కోరిక అయిన సెల్‌టవర్,నార్సింపల్లి నుండి కొత్తకోట వరకు తారురోడ్డు,మంచినీటి సదుపాయం కొసం వాటర్ ట్యాంకు లు ఏర్పాలు చెయ్యాలని ప్రజలు కోరారు. స్పందించిన పల్లె సింధూరరెడ్డి తను ఎమ్మెల్యే గా గెలుపొందిన అనంతరం మొదటి10 సంతకాలలో నార్సింపల్లి గ్రామాల ప్రజల కష్టాలను తీర్చడానికి శక్తివంచన లెకుండి కృషిచేస్తానని హామిఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలిపారు. జగన్ పాలనలో ఇప్పటికే మన రాష్ట్రం 50 ఏళ్ళు వెనక్కి వెళ్లింపోయిందన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా అందిస్తారన్నారు. కష్టాల్లో ఉన్నరైతులను ఆదుకోడానికి పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఏటా 20వేలు పెట్టుబడి సహాయం అందిచనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపరపార్టి మండల కన్వీనర్ మల్‌రెడ్డి,బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ,యూనిట్ ఇన్‌చార్జ్ గంగాద్రి,మహిళా నాయకురాలు లావణ్య,మాజీ ఎంపిపి శ్రీరామ్‌రెడ్డి, తెలుగు యవత నాయకులు బాలాజి,హరి,మాజి సర్పంచ్ చెన్నకేసులు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పేమ్మల మహేష్,గంగిరెడ్డి,ఫణికుమార్ టిడిపి కార్యకర్తలు,నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సాయివిద్యార్థుల గ్రామసేవ

పుట్టపర్తి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త



గ్రామసేవ నిర్వహిస్తున్న సాయివిద్యార్థులు

పట్టణంలో శ్రీమతి ఈశ్వరమ్మ పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులు గ్రామసేవలో పాల్గొన్నారు. మంగళ వారం ఈ నెల 11న సెంట్రల్‌బోర్డ్ ఎడ్యుకేషన్(సిబియస్ఇ)ఆధ్వర్యంలో ఈ నిర్వహించిన పదవతరగతి పరీక్షలు ముగిశాయి. సత్యసాయి బోధనలతో మనవసేవవే మాధవ సేవ, గ్రామసేవే రామసేవ అన్న సూక్తితో మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామాలైన అమగొండ పాళెం,రాగప్పగారిపల్లిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారు స్వయంగా తయారు చేసిన పులిహోర,చక్కెరపొంగలి ప్రసాదాలను అందజేశారు. తము సాయిబిడ్డలమని ప్రతిఒక్కరిని ఆప్యాయంగా సాయిరాం అంటూ పలకరించి ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ అటవీ గ్రామాలలో గ్రామ సేవ నిర్వహించడం తమకు ఎంతె ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

# కొత్త ఓటు నమోదుకు మరో అవకాశం

పుట్టపర్తి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త

కొత్తగా ఓటు నమోదు చేసుకోడానికి ఎన్నకల కమీషన్ మరోఅవకాశం కల్పించింది. ఈ మేరకు మంగళవారం ఎన్నకల కమీషన్ ఒక ప్రకటన విడుదల చేసింది రాష్ట్రంలో మే నెల 13వ తేదీ ఎన్నకలు నర్వహించనున్నారు. ఏఫ్రిల్ నెల 15వ తేదీ లోగా 18 ఏళ్ళునిండిన యువత ఇంకా ఎవరైన ఓటునమోదు చేసుకోని వారు ఉంటే ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమీషన్ మరోఅవకాశం కల్పించింది. 18 ఏళ్ళ నిండిన వారు తమ ఆధార్‌కార్డు తో సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా ఓటు కొత్తగా నమోదు చేసుకోవచ్చని ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకొని ఓటు హక్కుపొంది ప్రజాస్వామ్య దేశంలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

